క్యూబా విప్లవోద్యమంలో కొంగ్రొత్త పరిణామాలు

ముఖ్యమైన మూడు రాజకీయ పార్టీలూ ఏకమై 'ఏకీకృత విప్లవసంస్థ' ఏర్పరచడానికి సన్నాహం

విప్లవనాయకుడు బ్లాన్‌రోకాతో ఐ. పి. ఏ. ప్రత్యేకవిలేకరి ఇంటర్వ్యూ

"అమెరికన్ సామ్రాజ్యవాదులు తమకి 90 మైళ్ళలో వున్న క్యూబాలో కమ్యూనిజాన్ని అపలేకపోయారుగాని, ఎంతో దూరంగా వున్న లావోస్, వియత్నాం, కొరియాల్లో కమ్యూనిజాన్ని ఆపుతామంటూ మొనగాళ్లవలే బయలుదేరారు ఇది చారిత్రక ప్రాముఖ్యంగల గుణపాఠం" అని వ్యాఖ్యానించారు క్యూబా విప్లవ సంస్థల ప్రముఖ జాతీయ నాయకుడు బ్లాన్‌రోకా.

ఆఫ్రికాఖండంలో లెనిన్ బొమ్మ కందకార్చిన దుర్మార్గుడి ద్వారా బ్లాన్‌రోకా పాత్రికేయులకి జవాబుచెప్పారు. ఆ ఇంటర్వ్యూలో ఒకానొక ప్రశ్నకు గంభీరంగానూ, ఒకానొక ప్రశ్నకు కడుపు పొట్టలయ్యేటట్టు నవ్వుతూనూ బ్లాన్‌రోకా చాలా హుషారుగా వున్నాడు.

1962 జూలై 26 న ఆయనకి 56వ సంవత్సరం పూర్తయింది. జన్మస్థానం: ఓరియంట్ రాష్ట్రంలోని మాంజా మిల్లో. నిరుపేద కుటుంబంలో పుట్టాడు. చిన్నతనంనుంచీ బ్రతుకు తెరువుకోసం ఎన్నో కష్టాలు పడ్డాడు. 1919 నుంచి 30 వరకూ న్యూస్ పేపర్లమ్ముకునే కుర్రవాడుగానూ, వడ్రంగిగానూ, ఎలిమెంటరీస్కూలు టీచరుగానూ, కాస్త్రులు కట్టేవాడుగానూ, చెప్పులు ఫ్యాక్టరీ కార్మికుడుగానూ పనిచేశాడు. 1929 లో కార్మిక సంఘాల్లో చురుగ్గా పనిచేసే కార్యకర్త అయ్యాడు 1930 లో చెప్పులుకుట్టే వాళ్ల సంఘానికి కార్యదర్శిగా ఉన్నాడు. క్యూబా కమ్యూనిస్టు పార్టీ 1924 లో ఏర్పడింది. రోకా 1929 లో కమ్యూనిస్టు పార్టీలో చేరాడు.

మార్క్స్ - లెనిన్‌ల బోధనలతో ఉత్తేజితుడైన రోకా కమ్యూనిజం కోసం బ్రహత్తర బాధ్యతలను కూడా తన భుజస్కంధాలపై వేసుకోవడం మొదలు పెట్టాడు. అటుతరువాత రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిగానూ, కూడా కమిటీ కార్యదర్శిగానూ ఎన్నికయ్యాడు. 1938 లో కేంద్ర కమిటీ సభ్యుడయ్యాడు. 1944 లో పార్టీకి పాపులర్ సోషలిస్టు పార్టీ అని పేరు పెట్టారు. అప్పుడు బ్లాన్‌రోకా ప్రధాన కార్యదర్శి అయ్యాడు. దేశభక్తి పూరితమైన విప్లవకార్యకలాపాలు నిర్వర్తిస్తున్నాడన్న క్రోధంతో అభివృద్ధి నిరోధకులు రోకాను వెన్నాడారు. మాస్కోలో 22 వ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ జరిగినప్పుడు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్ ఘోష్‌తో రోకా కలుసుకున్నాడు, తమకున్న ఉక్కు సిద్ధాంత గ్రంథాలూ, [illegible] గ్రంథాలూ రచించాడు. [illegible] లో సోషలిజం ప్రసాదులు" అనే గ్రంథం వాటిలో ఒకటి. ఇప్పుడీయన క్యూబాలోని ప్రముఖ దినపత్రిక 'హోయ్'కి ప్రధాన సంపాదకుడు. ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీ "ఏకీకృత విప్లవసంస్థ"లో కలిసివుంది. క్యూబా ప్రజల ప్రియతమ నేత నాయకుడు ఫిడెల్ కాస్ట్రో ఈ పర్యవేక్షణ కార్యదర్శి. దానికి 24 మంది సభ్యులలో జాతీయ కార్యవర్గం, ఆరు గురితో కార్యదర్శివర్గమూ ఉన్నాయి. ఈ రెండింటి లోనూ బ్లాన్‌రోకా సభ్యుడు.

ఈ ఏకీకృత విప్లవ సంస్థ స్వభావాన్ని, పాత్రమ, ఈ సంస్థలో క్యూబా కమ్యూనిస్టుపార్టీ విలీన మవటానికగల పరిస్థితులనూ తెలుసుకుందామన్న ముఖ్యోద్దేశంతో నే నేమన బ్లాన్‌రోకాను ఇంటర్వ్యూ చేశాను.

క్యూబన్ విప్లవానికి వెనకఉన్న చారిత్రక విషయాలు

ఆయన క్యూబన్ విప్లవానికి వెనకఉన్న చారిత్రక విషయాలను, విప్లవానికి పూర్వం వివిధ రాజకీయ వర్గాల పాత్రను క్లుప్తంగా చెబుతూ యిలా అన్నారు:

"మితవాద అభివృద్ధి నిరోధక పక్షాల దగ్గరనుంచి అతివాద పక్షాల వరకూ అక్కడ పార్టీలున్నాయి. బూర్జువావర్గానికి చెందిన పార్టీల్లోనూ, కార్మికుల్లోనూ కొంతమంది సంకోచంగా మొదట విప్లవాన్ని బలపరచారు. కాస్ట్రో నియంతృత్వాన్ని కూలద్రోసి 1959 జనవరి ఒకటవ తేదీనాడు ఏర్పడిన ప్రభుత్వంలో కొంతమంది వ్యక్తులు చేరుకోబడ్డారు. ప్రజాబలం కోల్పోయినా 1959 చివరిదాకా క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీ వంటి పంథాలు మీటింగులు పెడుతూ కేవుతున్నాయి. విప్లవ ప్రభుత్వం తలపెట్టిన ప్రజారంజక పథకాలకు వారు వైముఖ్యం వెల్లడించి, తమ నిజరంగు తామే బయటపెట్టుకున్నారు.

"క్రమక్రమంగా విప్లవపథంలో అనేక ప్రజోపయోగకర చట్టాలు వస్తుండేసరికి ఇటువంటి బాపతు జనం మియామీకి, అమెరికాలోని ఇతర చోట్లకూ కలవ వెళ్ళిపోయారు.

"విప్లవ కార్యక్రమాలు ఉద్ధృతమవుతున్న కొద్దీ విప్లవ భావాలు ఉడిగిపోయినవారంతా బయటపడుతూ వుంటారు. క్యూబా బూర్జువా వర్గం కూడా అలానే బయటపడింది...."

"విప్లవం అభివృద్ధి చెందుతున్న కొద్దీ జాతీయబూర్జువాతికి సామ్రాజ్యవాదులతోనూ, భూస్వామ్య వర్గాలతోనూ గల బలమైన ముఖ ఆర్థిక సంబంధాలు బయటపడ్డాయి. జాతీయ పారిశ్రామిక సంస్థలు అమెరికన్ ట్రస్టులతోనూ, గుత్తవ్యాపారుల ప్రయోజనాలతోనూ చెలిమికట్టి ప్రజల్ని దోపిడీ చేయడానికి కాంట్రాక్టులు కుదుర్చుకున్నాయి"

"వ్యవసాయ సంస్కరణల చట్టాన్ని ప్రవేశపెట్టేటప్పుడు పెద్దభూస్వామ్య (జమీందారీ - జాగీర్దారీ) వర్గాల్లో, సారవంతమైన భూమి నంతా తరతరాలు ఆక్రమించుకున్న అమెరికన్ సామ్రాజ్యవాదులే కాకుండా - చుట్టల ఫ్యాక్టరీల యజమానులు, జవుళిమిల్లుల యజమానులు, బూర్జువా "జాతీయ" ప్రతినిధులూ పెక్కుమంది ఉన్నట్టు వెల్లడయింది.

"వ్యవసాయ సంస్కరణల చట్టాన్ని అమలుపరచినవెనువెంట నే వీరంతా విప్లవాన్ని ఎదిరించడం మొదలుపెట్టారు. ఈ దుష్ట యత్నానికి క్యూబన్ ప్రజల సహాయ సహకారాలు లభ్యం కాకపోయేసరికి వీరంతా అమెరికన్ సామ్రాజ్యవాదం వైపు కరణుకొచ్చారు. 1961 ఏప్రిల్‌లో విళ్ళను వెనకాల వేసుకొని అమెరికన్ సామ్రాజ్యవాదం



క్యూబా విప్లవనాయకుడు కాస్ట్రో

బాటు, అనేక సందర్భాల్లో, వివిధ మోతాదుల్లో నగరాల్లోని పెద్ద భూస్వాములూ, కొన్ని రకాల చిల్లర వ్యాపారులూ, టోకు వ్యాపారులూ, వడ్డీ వ్యాపారులూ తదితర దోపిడీదార్లూ— హెచ్చు సంఖ్యలో లేకపోయినా ప్రత్యేకించి హానికరమైనవారు.

1961 ఏప్రిల్‌లో అమెరికన్ సామ్రాజ్యవాదులు ఆర్థిక సహాయం చేసి, ప్రోత్సహించి నిర్వహించిన, తిరుగుబాటునాటికి ఈ సాంఘిక శక్తులూ, రాజకీయవర్గాలూ పూర్తిగా అప్రతిష్ఠపాలై క్యూబా రాజకీయ జీవితంలో స్థానం కోల్పోయాయి. (ఫైడెల్ కాస్ట్రో) అతి స్పష్టంగా క్యూబా సోషలిస్టు దేశమని ప్రధాన పర్యాయం ప్రకటించారు.

విప్లవానికి ప్రజల అండదండలు

అటు తర్వాత కమ్యూనిస్టుపార్టీతో సహా అక్కడున్న వివిధ విప్లవ శక్తుల్ని గురించి రోకా ప్రస్తావిస్తూ ఇలా అన్నారు. "గ్రామీణవర్గం, కైతాంగం, పట్టణ పెటీబూర్జువా - మొత్తం మీద క్యూబన్ ప్రజానీకం, పేదప్రజలూ క్యూబన్ విప్లవానికి ప్రధానమైన సాంఘిక శక్తులు.

సామ్రాజ్యవాదులతోనూ, విప్లవద్రోహులతోనూ చేరి విద్రోహులైనవారూ, దేశాంతరంపోయినవారు మినహా మిగతా క్యూబన్ ప్రజానీకంలో పదింట 9 వంతుల మంది క్యూబన్ విప్లవం తమదనుకొని పట్టుదలతోనూ, దీక్షతోనూ సహాయం చేస్తున్నారు. క్యూబన్ విప్లవంలో భాగమైన యీ వర్గ శక్తులే దేశంలోపల దాన్ని బలపరుస్తూ సంరక్షిస్తూ, ముందుకు తీసుకుపోతున్నాయి. ఈ శక్తులు దేశంలోని విప్లవ ప్రతీఘాత శక్తులకన్నా పెద్దవని, బలీయమైనవీకూడ. సంఘటిత విప్లవ ధోరణులకు ప్రాతినిధ్యం వహించే మూడు రాజకీయ సంస్థలున్నాయి.

1. ఫైడెల్ కాస్ట్రో నాయకత్వాన బ్రిటిష్ నియంతృత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం నడిపిన జూలై 26 ఉద్యమం. విప్లవ ప్రభుత్వంలో వీరి పాత్ర ముఖ్యపాత్ర నిర్వహిస్తున్నారు.

2. క్యూబా పాపులర్ సోషలిస్టు పార్టీ (ఇదే కమ్యూనిస్టు పార్టీ) మార్క్సిస్టు - లెనినిస్టు సిద్ధాంతాన్ని ఆధారం చేసుకొని విప్లవంకోసం మీద చేసిన పోరాటాలు, త్యాగాలు అమూల్యమైనవి.

3 క్యూబాలోని దేశభక్తియుత విద్యార్థి ఉద్యమానికి ప్రాతినిధ్యం వహించే మార్చి 13 విప్లవ నిర్వాహక సంస్థ.

విప్లవ సంస్థలమధ్య ఐక్యత

"ప్రస్తుతం ఈ మూడూ ఏకమవుతున్నాయి. ఐక్య విప్లవ సంస్థా నిర్మాణంవల్ల ఆశయం-ఆచరణ - సిద్ధాంతాల విషయంలో ఐక్యతకు ప్రాధాన్యమివ్వబడుతోంది. ఇకముందు కమ్యూనిస్టు పార్టీ స్వయంగా నిర్వహించవలసిన పాత్ర ఏ దీ లేదు విప్లవశక్తులన్నీ సంపూర్ణంగా సమ్మేళనమవడానికి కావలసిన సముచిత వాతావరణం సృష్టించడం కోసం కమ్యూనిస్టుపార్టీ రద్దుచేయబడింది. విడివిడిగావున్న మూడు విప్లవ శక్తులూ మార్క్సిజం - లెనినిజాన్ని మూలసిద్ధాంతంగా అంగీకరించటంవల్ల ఈ ఐక్యతి సుసాధ్యమయింది. మార్క్సిస్టు - లెనినిస్టు సూత్రాలనాధారం చేసుకుని ఒక పార్టీగా సంయుక్త మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీని నిర్మించడానికి కావలసిన ఏర్పాట్లు చేయబడుతున్నాయి.

"విప్లవ విజయంకోసం ఐక్యమైవున్న యీ మూడుశక్తులూ సంపూర్ణంగా విలీనమయ్యే పరిస్థితులు త్వరితం చేయడానికి పరికల్పనా చర్యయే యీ ఏకీకృత విప్లవ సంస్థ "సోషలిస్టు విప్లవ ఐక్యపక్ష" నిర్మాణాన్ని ప్రకటించే ఈ కొత్తపార్టీ ప్రధాన మహాసభత్వరలోనే - బహుశా వచ్చేసంవత్సరం జరుగుతుంది.

"క్యూబన్ ప్రజల మన్ననలను చూరగొన్న ప్రియతమ నాయకుడు ఫైడెల్ కాస్ట్రో నాయకత్వాన సోషలిజాన్ని నిర్మించేదానికోసం కలిసి పనిచేయడానికి మేమంతా ఒప్పుకున్నాం."

గ్రామీణవర్గ అగ్రగామిగా కమ్యూనిస్టుపార్టీ ఒక్కటే సోషలిస్టు విప్లవాన్ని నడపగలదని మా అవగాహనం."

"మరి క్యూబన్ ఉదాహరణ అంటే ఏమైనా కొత్తవిప్లవం ఇంధనమంటారా?" అని ఈ దశలోనూ మిత్రుడు లక్షపతి రాయి ప్రశ్నించాడు.

రోకా చిరునవ్వునవ్వి ఇలా జవాబిచ్చారు:

"ప్రజారంజక విప్లవాలన్నీ తమ సొంత లక్షణాలూ, విశిష్టతలూ కలిగివున్నాయి, రష్యా హెచ్చు పారిశ్రామికీకరంతమైన దేశం కాకపోవడం వల్ల, రష్యన్ విప్లవాన్ని లెనిన్ జయప్రదంగా నిర్వహించేసరికల్లా సాంప్రదాయక మార్క్సిస్టులందరూ చకితులయ్యారు. కాని వాస్తవిక పరిస్థితుల్ని సరిగా అధ్యయనం చేసిన లెనిన్‌పార్టీకి మాత్రం స్పష్టమైన అవగాహన వుంది. లెనిన్‌గ్రాడ్, మాస్కోలాంటి నగరాలలో ప్రారంభించి, అక్కడ నుంచి పల్లె ప్రాంతాలకు కదిలారు. చైనా విప్లవం సంగతి తీసుకోండి వారు పట్టణ ప్రాంతంలో ప్రారంభించి నగరాల్లోకి యాత్రనడిపి విప్లవశాస్త్రానికి ఇంకొక ఉప్పు తీసుకొన్నారు. అలాగే క్యూబాకు కూడా తన సొంత విశిష్టత ఉంది ఇదంతా ఆయా ప్రత్యేక సమయాల్లో పరిస్థితులమీద ఆధారపడి వుంటుంది.

"జూలై 26 ఉద్యమ నాయకత్వం ఆదిలో కమ్యూనిస్టు కాని మాట నిజం కాని విప్లవపరిణామం లో పే మార్క్సిస్టు - లెనినిస్టు స్వరూపం ఏర్పడింది అంటే దానిఅర్థం మార్క్సిజమంటే తెలియదని కాదుసుమా! 1961 ఏప్రిల్‌లో క్యూబన్ విప్లవం సోషలిస్టు విప్లవమని ప్రధాని ఫైడెల్ కాస్ట్రో ప్రకటించారు. ఇప్పుడు మార్క్సిజం - లెనినిజాలపట్లగల ప్రగాఢ విశ్వాసాన్ని ఆయన అన్ని ఉపన్యాసాల్లోనూ అతి స్పష్టంగా వివరిస్తున్నారు."

ఉదయరాగం

చిత్రం: — విరిశెట్టి అచ్యుతరావు

విశాలాంధ్ర

వ్యంగ్యరచన:

'ఆంధ్రరాష్ట్రంలో ప్రజాస్వామ్యం'

ప్రముఖుడైన పాండిత్య ప్రకర్తలో నానాభాషలనూ కలగూరగంపగా చేసి, సుధీర్ఘో పన్యాసమొలిచ్చి పండితపామరులను సంతోషపారవశుల నోలలాడించి, సెహబాస్ అనిపించుకోగల రాజకీయ దురంధరుడు శ్రీశ్రీశ్రీ జంబుకేశ్వరంగారు "ఆంధ్రరాష్ట్రంలో ప్రజాస్వామ్యం" అనే అంశంపై చెబిచి పాడుగ్రామంలో ప్రసంగిస్తానని తెలిసి, హుటాహుటిని ఆ గ్రామంబు కరిగితి.

శ్రీ జంబుకేశ్వరంగారి ప్రతిభ తెలియనివారుగాని, ఆయనను గురించి వినని వారుగాని ఆ ప్రాంతంలో అట్టే మంది లేరంటే అశ్చర్య పడవలసిన పని లేదు. నేను ఆ గ్రామం చేరుకునే సరికే, ఆ గ్రామమంతా పండుగచేసుకుంటున్నదా! అన్నట్లు ఉంది. వీధులన్నీ పావడాక్షరాలతోనూ, కపాలాలపై వ్రాసి వేలాడగట్టిన "స్వాగతం" బోర్డులతోనూ కళకళలాడుతున్నాయి. ఎవరో గిట్టనివాళ్ళు కట్టిన పదతోరణాలు చెదురుమదురుగా కనపడకపోవటంలేదు.

జనసందోహంతో వీధులన్ని కిటకిటలాడుతున్నాయ్ నలుగురు చేరిన చోటల్లా జంబుకేశ్వరంగారి గురించిన చర్చలే.

సభాప్రాంగణ మంతా కేకలతో, అరుపులతో పెద్ద జాతరలా ఉంది. వేదికను చూటిమువ్వటగా అలంకరించారు. "ఆంధ్రరాష్ట్రంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి," "జంబుకేశ్వరం జిందాబాద్"అనివ్రాసిన అట్టముక్కలు పందిరినిండా వ్రేలాడుతున్నాయి.

శ్రీ కేశ్వరరావుగారు (గ్రామ నాయకుడు) సభికులను సర్దటంలో పతమత మౌతున్నాడు. జంబుకేశ్వరంగారు వస్తున్నారనీ, ప్రశాంతంగా ఉండమనీ, శ్రీ మార్జాల రావుగారు (ఉపనాయకుడు) మైకులో హెచ్చరిస్తున్నాడు. వేదికకు దగ్గరలో ఉండాలని ముందుకు తోసుకు వస్తున్న జనంతో సభాస్థలి అంతా కందరగోళంగా ఉంది.

హఠాత్తుగా లైట్లన్నీ ఆరిపోయాయి. గందర గోళం మరింత ఎక్కువైంది. ఈలలు, కేకలు, చప్పట్లు దిక్కులుమార్మోగాయి. "మీటింగు అల్లరి చేయటానికి హింసావాదుల చర్య" అని ఎవరో పెద్దగా అరిచారు.

లైట్లు వెలిగేసరికి శ్రీ జంబుకేశ్వరం గాయరత్నుఖ చితసింహాసనంపై ఆసీనులై ఉన్నారు.

ముఖంలో మందహాసం చిందుల్తాడుతోంది. (సరిపడనివాళ్ళు జిడ్డు ముఖమన్నారు). నెత్తిపై కుళ్ళాయి, బుష్‌కోటు, ధోవతి, కాళ్ళకు కాబూలీ చెప్పులు ధరించారు.

జంబుకేశ్వరంగారిని చూడగానే ప్రేక్షకులు ఆనందాతిశయంతో యీలలు వేస్తూ, ధీర్ఘ హర్షధ్వానాలు చేశారు. పున్నమి చంద్రుణ్ణి చూచి సాగరం ఉప్పొంగినట్లు జనం పొర్లిపోయింది. దినకరుని చూచి వికసించిన పద్మాల్లా ప్రజల హృదయాలు వికసించాయి. ఎంతో కష్టంమీద గాని ప్రజల్ని అదుపులో పెట్టడం సాధ్యం కాలేదు.

శ్రీ కేశ్వరరావుగారు సభికులకు, ముఖ్య అతిథి శ్రీ జంబుకేశ్వరంగారికీ, స్వాగతం చెప్పి అంతా ప్రశాంతంగా ఉండాలనీ, జంబుకేశ్వరంగారి అమూల్య సందేశాన్ని వినాలనీ వినయపూర్వకంగా అర్థించారు. ముఖ్యఅతిథిని కిల్యకేకలతో దండలతో ముంచెత్తారు.

కరతాళధ్వనుల మధ్య శ్రీ జంబుకేశ్వరంగారు లేచి నిలబడి, ఒక చేత్తో మైకును పట్టుకొని (ఎందుకో సరిగా నిలబడలేక పోతున్నారు) ఈ విధంగా ప్రసంగించారు:

"సోదరీ సోదరులారా!

(మీటింగులో నుండుకు కూడా స్త్రీలెవరూ కన్పడలేదు).

ఈ నాడు నాదర్శన భాగ్యం మీకు లభించియుండెడి కాదు ఆ వెంకటేశ్వరుని కృపవలన గండంగడచి యిక్కడకు చేరుకోగల్గాను. దారిలో మిత్రులు కొంతమంది కారు ఆపి గొప్పగా సన్మానం చేశారు. చల్లని, తెల్లని పానీయాలిచ్చారు. నాకైతే అంత యిబ్బంది కలుగలేదుగాని, మా డ్రైవరుకు కొత్తకాబటంవలన ఒళ్లు తిప్పింది. కారు రోడ్డుక్రిందకు తోలాడు.

ఎల్లాగైతేనేం యిక్కడకు చేరుకోగల్గాం. మీకు దర్శన భాగ్యం కల్గించినందుకు నన్ను నేను అభినందించుకుంటున్నాను.

నేను మీకు దర్శనమిచ్చేముందు లైట్లన్నీ ఆరిపోయాయి. నేనువచ్చిన తరువాత మళ్ళీ వెలిగాయి. ఇందులోని గీతారహస్యం మీకు అర్థమై ఉండదు. ఎందుకంటే మీరన్నీ ఒట్టి మట్టిబుర్రలు. మీ తలకాయలు ఎప్పుడో తాకట్టు పెట్టేశారు.

మనం ఇన్ని సంవత్సరాలు పరదాస్య తిమిరంలో పడిఉన్నాం. యిప్పుడు పరాయివాళ్ళను పారదోలి మనం అంటే - మేము పెత్తనం సంపాదించుకొన్నాం. అంటే చీకట్లోనుంచి వెలుతురు లోకి వచ్చామన్న మాట! ఇంత గొప్ప విడియాను కనిపెట్టినందుకు మీ నాయకులను అభినందిస్తున్నాను.

మీరంతా ఆంధ్ర రాష్ట్రం కొరకు వినయ విధేయతలు కలవాళ్ళు.

తిన్నా, తినకపోయినా, కడిపినా, ఎండినా, నొచినా, వచ్చినా కిక్కుడ మనకుండా ప్రశాంతంగాటివిన్నారు.

(మిగతా 5 వ పేజీలో)

శ్రీశ్రీశ్రీ జంబుకేశ్వరంగారి ప్రసంగం

ఉత్తరజోగిలు

కొండగుర్తులు

రోదసీ పరిశోధనలకు అగ్రరాజ్యాలు అనవసరమైన ప్రాముఖ్యమూ, ప్రచారమూ ఇస్తున్నాయనీ, ఇది తమ పలుకుబడినీ ప్రతిష్ఠనూ పెంచుకోవటానికేనని సర్ జాన్ కాక్రాఫ్ట్ అనే బ్రిటిషు శాస్త్రవేత్త ఆక్షేపిస్తున్నాడు. నిరాయుధీకరణా, బడుగు దేశాల ఆర్థికాభివృద్ధీ, జనసంఖ్యలను అదుపులో ఉంచటమూ మొదలైన సమస్యలను గురించి చేయవలసింది ఎంతైనా ఉన్నదని ఆయన వాదం.

మానవ మారణంకోసం అణ్వస్త్రాలు ఉత్పత్తిచేయ్యటంలో ఎలాంటి దుర్వినియోగమవుతున్నదీ కూడా సర్ జాన్ చెప్పాడు. అందుచేత రోదసీ పరిశోధనలను గురించి ఆయనచేసిన ఆక్షేపణ సమర్థనీయ పూర్వకమైనదే అనాలి. అయినప్పటికీ ఈ ఆక్షేపణ అసందర్భంగా ఉన్న దేమోనని నాకుతోస్తున్నది.

ఈనాటి ప్రపంచ సమస్యల పరిష్కారానికి శాస్త్రజ్ఞాన దుర్వినియోగం కాకేకాదు. రాజకీయాలు, అభ్యుదయకర, నిరోధక శక్తుల మధ్యసాగే సంఘర్షణ. శాస్త్రజ్ఞాన దుర్వినియోగానికి కూడా ఇదే మూలకారణం. ప్రపంచ రాజ్యాలు మానవ మారణానికి పేస్తున్న వ్యయంతో ప్రపంచంలో అన్ని దేశాలనూ ఆర్థికంగా వైకి తీసుకు పోవచ్చు! భూమి మీద దారిద్ర్యమూ, నిరుద్యోగమూ, అంటువ్యాధులూ, నిరక్షరాస్యతా లేకుండా చెయ్యవచ్చు. కాని ఆ పని ఎందుకో జరగటం లేదో మన అందరికీ తెలుసు రాజనీయ కారణాలవల్ల అమెరికా బ్రిటనులవంటి అగ్రరాజ్యాలే మారణ కృషి కోసం తమ ప్రజలకు దారిద్ర్యమూ, నిరుద్యోగమూ, యుద్ధ ప్రమాదమూ తెచ్చిపెట్టుకుంటున్నాయి.

శాస్త్రజ్ఞానం దుర్వినియోగమవుతున్నది అంతరిక్షనౌకల (ప్రయోగం లోనా? అణుబాంబులు ఉత్పత్తిలోనా? నిరాయుధీకరణా, బడుగు దేశాల అభివృద్ధి వగైరా వగైరా అంతర్జాతీయ కార్యకలాపాలకు అంతర్జాతీయంగా ఆలోచనకూడా లేదు లాగున్నది. అమెరికాలో కనీసం 50 లక్షలమంది నిరుద్యోగులున్నారు. తీయకుండా అధిక సంఖ్యలో నిరుద్యోగులుండటం బడుగు దేశపులక్షణం. అత్యంత ధనసంపన్నమైన అమెరికా ఈ బడుగు తనాన్ని పరిష్కరించుకో లేనప్పుడు మానవకళ్యాణానికి ఏం కృషి చేస్తుంది?

రష్యామాట ఏమైనాగాని, అమెరికా కుటుకు 'ప్రతిష్ఠ' కోసం రోదసీ పరిశోధనలు సాగించడంలేదు. అణ్వస్త్రాలను అమెరికా ఎందుకు పేర్చిపెట్టుతున్నదో, అందుకే రోదసీ పరిశోధనలు కూడా చేస్తున్నది - యుద్ధావసరాల నిమిత్తం. ఈ సంగతి అమెరికా దాచటంలేదు. కాకపోయినా రష్యాకు చాలా వెనకబడిఉన్నట్టు ప్రతి సారీ రుజువు చేసుకోవటంలో అమెరికాకు వచ్చేప్రతిష్ఠ ఏమిటో ఊహించటంకష్టం.

ఒకవిధంగా రష్యాచేసే అంతరిక్ష ప్రయోగాలుకూడా యుద్ధానికి సంబంధించి ఉన్నాయనుకోవచ్చు. ఈ క్షిపణులలోనుండి ఒకసారి చేసు చెప్పినట్టు, ఒక అంతరిక్ష నౌకనైనా కాల్చి వేయగలిగితే - మూడు మైళ్లు ఎడంగా - ఇంకో అంతరిక్ష నౌకను పంపిన కేంద్రంతో రాకెట్ యుద్ధం తెచ్చిపెట్టుకోవటానికి బుద్ధిగల ఏదేశమైనా జంకి తీరాలి.

(విమానాలలోంచి బాంబులు పడవేసినట్లుగా అంతరిక్ష నౌకలనుంచి బాంబులురాల్చటంఅసంభవమనిచాలా మందికి తెలిసినట్లు కనబడదు. అంతరిక్ష నౌకనుంచి ఒక బాంబును బయటికి తోసినా అది కూడా శాంతిబాటే అంతరిక్షంలో తిరుగుతూ ఉంటుందిగాని భూమి కేసి రాదు. అయితే రాకెట్ సహాయంతో బాంబులను భూమిపైకి పంపవచ్చు. కాని అది అవసరం. గంటకు 18 వేల మైళ్ళ వేగంతో తిరిగే అంతరిక్ష నౌకనుంచి రాకెట్ సహాయంతో శత్రు

(మిగతా 5 వ పేజీలో)

కొడవటిగంటి కుటుంబరావు

పంతుళ్ళు లేకుండా పాఠశాలలు

హైద్రాబాదు, సెప్టెంబరు 8

"మన గ్రామసీమల్లోని కొన్ని పాఠశాలలు చాలాకాలం పంతుళ్ళు లేకుండానే నడుస్తూ వుంటాయి. స్కూళ్ళ ఇన్‌స్పెక్టరు ఇన్‌స్పెక్షనుకోసం వచ్చాడని తెలిసినప్పుడు మాత్రం తకిమని పంతుళ్ళు ప్రత్యక్షమౌతుంటారు" అని ఆంధ్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ యల్ యన్ గుప్త నిన్న యిక్కడ 'శకువిహార్'లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ సభలో ఉవాచ

చూశారా! మన ఆంధ్రప్రభుత్వ ఘనత!! పుస్తకాలు లేకుండా కానులూ, డాక్టర్లు లేకుండా ఆస్పత్రులూ నడుస్తున్నాయని యిదివరకు విన్నాం. ఇప్పుడు పంతుళ్ళు లేకుండా పాఠశాలలు నడుస్తున్నాయని వింటున్నాం.

మున్ముందు ఇంకేమి వింటామో!! జై ఆంధ్ర!!!

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో మాకే ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను మంచి కమీషను విదేశాలకు వ్రాయండి.

Ajanta Art Calendar Mfg., B 255, Madras-1.



హెచ్చరిక

క్లోస్కర్ యింజన్లు నమర్థ వంతముగా పనిచేస్తాయి దాని విడి భాగములు నకలైన దరఖాస్తు దొరుకుతాయి ఈ ఇంజన్లు కొన్న వారికి మతమ్మతులు, ఓవరు హాలింగులకు సౌకర్యాలున్నాయి.

క్లోస్కర్ యింజన్లు ఇలా ప్రజలకు అభిమానపాత్రం అవడంవల్ల దుకాణగల వ్యాపారస్థులు, స్థానికంగా నకిలీ విడిభాగములు తయారు చేయించి యింజన్లు బిగించి అసలు క్లోస్కర్ ఇంజన్లుగా చలామణిచేసి అమ్ముచున్నారు

ఈలాంటి నకిలీ ఇంజన్లు కొని డబ్బు పోగొట్టుకొని యిబ్బందులుపాలు కాకుండా ఉండేందుకుగాను రిజిష్టర్డు డీలరువద్దనే అసలు క్లోస్కర్ యింజన్లు కొనండి

ఇంజన్లు, విడిభాగాలు స్టాకులో తయారుగా ఉన్నాయి.

తెలంగాణాకు డిస్ట్రిబ్యూటర్లు:

గుంటి అండ్ కంపెనీ, (ప్రైవేట్ లిమిటెడ్) ఏకింద్రాబాదు.



స్టాకిస్టులు: మెస్సర్సు దాదా & కో, జవ్హర్‌లాల్ నెహ్రూరోడ్, (మహబూబ్‌గంజ్) హైదరాబాదు - 1.

అక్షరతూణీరం

కుల-పర్వతాల నిక్కులూ త్రిక్కులూ

ఏ కులమని కను విచారపడిగితే
ఏమని చెప్పాడు లోకులకు
లోకులకూ పలుగాకులకూ...

దూదేకులకులమని చెప్పలేక పోయాడా సిద్ధయ్య? కులం గీటురాయిగా మనిషి మంచి పెద్దలకు పెంకుట్టే మహాబులవంటివాళ్ళు ఏమని పోతారోనని భయపడివుంటాడు.

కర్మనుబట్టిమాత్రమేగాక, గుణాన్ని బట్టిమాడా వర్ణవిభాగం చేసినట్లు, ముద్దాయిగా శ్రీకృష్ణుణ్ణే వాజ్మూలు మిచ్చాడు. పనిపంపకం కోసం మూడిగా మోసూపి, స్థితిగతుల్ని నిర్ణయించి దబ్బనాలుగా తయారై, కులాలు సంఘాన్ని అడ్డానికి తెగగొట్టేశాయి. ఆయా కులాలకు కేటాయించిన గుణవిశేషాలు సంఘాన్ని నిలువునా చీల్చివేశాయి. మనుష్యులు మూసుకొన్న మనుషులు, వ్యాపారాలు బంధించుకొన్న ఉపకులాలు, వర్ణవ్యవస్థ హిందూ సంఘానికి దురవస్థగా పరిణమించింది. అగ్రవర్ణాలలో అసమర్థతనీ, అధమ వర్ణాలలో ప్రతిభా సంపత్తినీ ఇది గుర్తించబలకపోయింది. లోపలకు లలకులాడిపోయింది కనుకనే వెలుపలినుండి వచ్చే దాడులకు ఎదురొడ్డలేకపోయింది.

కుల పర్వతాలను శాకమృకతలుగా కొట్టివెయ్యగలవే మోగాని భారతభూతలమండి పెట్టివేయగలమా? కీశాసనం వేసుకొన్నాయి. కలాబ్దాలను ఎదిరించి నిలిచాయి. రాజ్యవిప్లవాలను మీరి జీవించాయి. పాపి చిరాయుః. సంఘానికి చెందిన ఏర్పాట్లుగా మొదలైనా, ఏకు మేకైనట్లు, మతాన్ని కాటందుకొన్నాయి. సంస్కృతిని తొలిచి తిన్నాయి.

శ్రీ రమణారెడ్డి

సాంఘిక జీవనంలో ఉండవలసిన సామరస్యాన్ని గావు కోలాయి. "అలవిధి లింకుగాక కులశేలమెల్లను కూల్చుగాక..." ఏది ఏమైనా సరే, కులం బలం సడ్డగిల్లలేదు.

ధనస్వామ్య వ్యవస్థ ఫలితంగా, సంఘం అస్తవ్యస్తం కాక తప్పదు. కిందిది మీదికీ, మీదిది కిందికీ మార్పు చెంది, ధనమే మనిషి హెచ్చు లాచ్చుల పడికట్టుగా, జన్మ కర్మాధికాలన్నీ అల్పాంశాలుగా రూపొందాలి. కలికాలం గదా మరి, బహుళంగా వర్ణసాంకర్యం జరగాలి. జాతీయ భావ ఝంఝామారుత తీవ్రతకు అడ్డుగోడలన్నీ నడ్డివిరిగి కుప్పగూలాలి. గ్రామికోద్యమాలు బలీయమౌతున్న కాలాన పీడితులు - పీడకులనే ఇరువర్గాలు మాత్రమే కను దగలాలి. విప్లవ విస్ఫురించింది. దూర రాని ఇరుకు సందులన్నీ దూరింది సంస్కృతి. మధురు పాశాన పడింది నగర జీవనం. బాహ్యజీవితంలో నాగరకత తేలుగు మీరింది. పదిమంది కలిసి మెసలే రైళ్లు, హోటళ్ళు, థియేటర్లు, ఆఫీసులు, పనిపాలలు వగైరా వగైరా ఎన్నో స్థిరపడ్డాయి. అయితే, స్వతంత్రతాచాయా మన మనస్సులను పూర్తిగా, కులగాడి భల్లూకపట్టు నుంచి? విరిగిందా కులం చిలుం?

మోటుగా వ్యవహరించేందుకు దమ్ములు చాలడంలేదు దానికిప్పుడు. పర్దీగా ముఖం చూపలేకున్నది. అయితే ఈ వ్యాకులపాటునుచూచి, కులంగాడు మరణించాడని భ్రమిస్తే గొప్ప పొరబాటు చేసిన వాళ్ళం అవుతాము. స్థూలాన్ని వదిలి, సూక్ష్మాన్ని ఆశ్రయించగలుగుతున్నది, పరకాయ ప్రవేశం చెయ్యగలుగుతున్నది; కామరూపిణి కాగలుగుతున్నది ఈ ఆసురీ పూర్వం మతాన్నెట్లాగో, అట్లాగే స్వయం రాజ్యాన్ని ఆశ్రయిస్తున్నది. విద్యా ఉద్యోగ అవకాశాలలో దానికి స్థానమ్యతి పూర్తిగా అక్షరాలా జరిగేలోపే ఇప్పుడప్పుడే వచ్చేట్లులేదు. ఓట్ల జాతరలో ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని మేకగాకేసి బలిగోరుకొంటున్నది. పీట్ల గట్టరలో నీసామండి వెలికివచ్చి రహస్యాలోచనా మందిరాలను తన రక్కసి మేనితో నింపగలుగుతున్నది. ఉచిత విద్యాచేతవాలకూ, అధిక ఉద్యోగావకాశాలకూ, కేటాయింపులకూ మినహాయింపులకూ, సామకరణోత్సవం తన చేతిమీదే చేస్తున్నది. దేశ సరాసరాశంలో ఎన్నో గూళ్ళుకట్టుకొని, ఎక్కడి కక్కడ అధ్యంతరాలు స్పష్టించి, ఒకే రాష్ట్రాన్ని అనేక సహకులాధిక్య మండలాలుగా విభజించగలుగుతున్నది. దీని తస్సాదియ్యా, పట్టి పల్లారుద్దామంటే, చేతికందదయ్యా దీని జుట్టు. పాదరసంలాజారిపోతుంది. గాలిలో కలిసి పోతుంది. మనస్సులను పట్టింది-ఇది "గాలి" కంటె చేయను మేసిందనే వాళ్ళు కొందరున్నారు. రాజ్యయత్నాలు విద్యాధికులూ స్వప్రయోజనాలకై ఈ భూతాన్ని తృప్తి పరుస్తున్నారనే, అయితేరాగలగౌరవంకంటె సచ్ఛాస్త్రి విమర్శ కొంటెవరకే పత్యాన్ని గర్భికరించుకొన్నట్టిది. కంచె చేనును మేయకముందే, చేనే కంచెను మేసిందని నా ఆరోపణ. సంఘం కుళ్ళుకిపోతే, ఏ అల్పసంఖ్యాక అధికారవర్గమైనా ఇంతబరి తెగించి ఉండేదికాదు. సంఘరక్షణాలలోప్రతిఘటనకే క్తిచ్చుబొరింది కనకనే ఈ అాచ్య క్రియలు యథేచ్ఛా వర్తనం చెయ్యగలుగుతున్నాయి. ఏ సంస్కరణకైనా, అనుకూల మనోవాతావరణ మంటూ ఒకటి ఏర్పడి వుండాలి. రాళ్ళ మీద చల్లిన విత్తు రాజనాలు సండింపగలదా మరి? కష్ట వర్గమే ప్రోత్సాహానికీ ధార్మ్యానికీ దిగిందంటే కారణం సంఘం భ్రష్టం కావడమే.

చుట్టూ పరికించి చూస్తే ఎందరెందరో ఘటనాఘటనా సమర్థులు కన్పడతారు - మాటల్లో! ఇంటికట్టుబడి, బిజినెస్ పెట్టుబడి, కాలేజ్లోసీటు, ఉద్యోగానికి సిఫార్సు, ఎన్నికలలో దాష్టీకం, మంత్రితో బాదరాయణ సంబంధం - యిలా తమకు తెలిసిన జిత్తుల విజయాలన్నిటిం తారకమంత్రం-'కులం'.

ఇవేవీ నేనాలు కావని అంగీకరిస్తాను. కొన్ని విశ్వవిద్యాలయాల్లో కులాభిమానాలు కారణంగా ఉద్యోగాలు ప్రాప్తించడంకూడా వదిలేస్తున్నాను. సాంస్కృతిక యాత్రకని బయల్దేరిన ఒక విద్యార్థి బృందాన్ని 'మా' దర్శకుడుగా వుండవలసిన ప్రొఫెసర్ నమశాళయుడు, ఆహార పానీయాలలో కొందరిని వెలిబెట్టడం గురించికూడా పట్టించుకోను. ప్రసిద్ధ దేవాలయాల కర్భగుడిలోనికి, పూజారికరమిచ్చినా దేవుడులాగ ప్రొఫెసరు అడ్డుపడి, 'కులం తెక్కువ' విద్యార్థులను పోనీయకుండా ఆజ్ఞాపించినా, పోనీ అనుకొందాం. కులాల ఎక్కువ తెక్కువలనుబట్టి పరీక్షలలో ఫలితాలు కృతిమంగా నిర్ణీతాలౌతున్నాయని ఒక అపనమ్మకం వ్యాపిస్తేకూడా పూర్వకోవడమేనా? ఇది విద్యకు భ్రంశభంగం కాదా? సంస్కారానికి జీవసమాధి కాదా?

మంత్రిమండలివంటి బాధ్యత గలిగిన సంస్థలో కులదామాషాబట్టి పీట్లు కేటాయింపు కావాలా? కనీసం ఒకటి రెండైనా, కనీసంఒకమారైనా, ఎన్నికలలోఅభ్యర్థిఅన్నలనునిర్ణయించేదికులం కాగలుగుతున్నప్పుడు, ఉద్యోగాలలో కులం ఆదనపు యోగ్యత కాగలుగుతున్నప్పుడు, ఈ దేశం బతికి బట్టకట్టేదెప్పటికి? ఈ సంఘం కడతేరేదెప్పటికి?

ముసుపటిలాగా కులంఇప్పుడులేదని ఒప్పుకొంటాను. వేసిన గొంగళి వేసిన చోట నేలేదు. బాటాబోళ్ళపాపే తీసుకొండి. ఏకంటు బ్రాహ్మణ యువకుడైనా, కొనుగోలుదారు కులమేదైనా, 'శాళ్ళ' తేలాల జరుగుతున్నాయి. ఒక కరణంగారి ఇట్టింటిలో'కడ' జాతి అధికారి రాచలీవిమందు మూలిగే నియోగం నిక్కుగురించి ఆలోచిస్తే కాలవిపర్యయానికి నవ్వవస్తుంది. జగ పిరికిగా లోకుల దృష్టిలో నిర్ణీతమైన వైశ్యకులంనుండి ఉద్దండ పిండాలు పుట్టుకొస్తున్నారు. గాంధీజీ, పొట్టి శ్రీరాములు వైశ్యులని పిరికివాళ్లుగా భావించేవాడు మూర్ఖుల్లో మూర్ఖుడు. సంఘంలోకి దలికి వచ్చింది. 'కులపక్షులు' మారుతున్నాయి. 'ధర్మాలు' తారుమారు చెందుతున్నాయి. పాత పేర్లు పదుగురిలో చిన్నతనం కలిగిస్తున్నాయనే భావంతో బాటు, శతాబ్దాలు న్యూనతకలిగించిన ప్రతిఅంశాన్నీ పరిత్యజించాలనే సంకల్పం జతకలిసిందనుకొంటాను. ఇది ఒకలాంటి ఆత్మగౌరవోద్యమం కావచ్చు. తన పత్రికలో సంపాదకీయానికి శీర్షిక వుండడంలో, ఒకానొక కులం యొక్క మామూలు పేరు వాడినందుకు సదరు దేవస్థాన కాకినోలతో ఆ సంపాదకుడి తలతిక్క వదిలిపోయింది అట్టయితే, తెలుగుసామెతలలో కులాలకు సంబంధించినవి మూలపడక తప్పవు. పేరుగాని నెపాన చేంకటరామశాస్త్రి ప్రతాపరుద్రీయంలో సృష్టించిన హాస్యం ఒక కులానికి అప్రతిష్ఠాకరమని ఊరుకోలగవచ్చు. సువిశిష్ట పాత్రమరికొందరికి మనసు కష్టం కలిగించవచ్చు. ఈ నాటికీ తెలుగునాటక సాహిత్యంలో వైశ్యపాత్రతో వికటహాస్యం ముడిపడివుండటం పరమవిచారకరం.

అయితే ఈ పేర్ల మార్పిడి కార్యక్రమంలో పట్టి సంస్కృతీకరణకు తృప్తిపడే ధోరణి కొంత కనిపిస్తుంది. తెలుగులో రానిగౌరవం సంస్కృతంలో కలుగుతుందా? అసలు పేరుబట్టి గౌరవం పోతుందా? బ్రాహ్మణకులం అనుభవించిన ప్రతిష్ఠకు ప్రలోభపడే ధోరణికూడ ఒకానొక్కడు హాస్యభాజనమౌతుంది. బ్రాహ్మణులు అనే మాటకయుందు, 'విశ్వ', 'నాయీ' వంటని తగిలించి తృప్తిచెందవలసిన అగత్యం ఏముంది? దేవభాషలలో కర్మకాండలో బ్రాహ్మణులకు నకలు కొన్ని చెలువడుతున్నాయి. పట్టిశాస్త్రి ఘనతా తృప్తి పరుస్తున్నారనే, అయితేరాగలగౌరవంకంటె సచ్ఛాస్త్రి బంజరోనే రత్నాలు పండిస్తున్నాయ ప్రక్కచేలు ఎండిపోతుంటాగా?

అసలు అని పండితకేతేగా. ఎంత నిస్వార్థపరులు కాకపోతే ఇంతత్యాగం చేస్తాడో చెప్పండి. అసే జీవభక్తుడే.

అంతేకాదు. నలభై ఎకరాలు సంపాదించినా ఎంత నిరాడంబరుడుగా ఉంటాడు? వేమంలో మార్పు ఏమనా వచ్చిందా? ఎంత కలుపుగోలు తనం, ఎంత వినయవిధేయత?అతిథులు గ్రామంలోకి వచ్చినప్పుడు మర్యాదలు చేయటానికి రెండు చక్కటి డాబాలు పోగంబోకులోకట్టించాడు ఆస్థలంలో పాఠశాల పెట్టాలని. కొంతమంది అల్లరి చేశారు. పాఠశాల ఎక్కడ పెటకో కూడదో చెప్పండి; మన నాయకుడు పాఠశాల పెట్టటానికి ఎక్కువగాఖర్చు పెట్టరద్దని, చెట్లకిందైనా పెట్టడమని నెత్తిన నోరు పెట్టుకొని గోల చేస్తున్నాడు. అందువల్ల గిట్టని వాళ్ళ మాటలు మీరు ఎందుకు పట్టుకోవాలి.

ఇంకొక విషయం చెబుతానువినండి. ఆ రెండు డాబాలు కిట్టటం వలన గ్రామానికి ఎంత అందం మొచ్చింది. పరాయివాళ్లు ఎవరైనా వస్తే, మన గ్రామాలు ఎంత అభివృద్ధి అయ్యాయోయిని చూడంగానే అట్టే అరమైపోతుంది.

(సిగ్గు, సిగ్గు అని సభలో కేకలు)

ఒక గ్లాసుడు చల్లని పవర్ పోడా పుచ్చుకొని, గొంతు సవరించుకొని శ్రీ జంబు కేశ్వరంగారు తిరిగి ఉపన్యాసం ప్రారంభించారు.)

మన దేశంలో ప్రజాస్వామ్యం లేదని కొందరు దుండగులు ప్రచారం చేస్తున్నారు. మన దేశంలో ఉన్న ప్రజాస్వామ్యం మరే దేశంలోనైనా మాడుండేమో చెప్పండి. ప్రతివాడూ బాగుపడటానికి అవకాశమివ్వాం. బుర్రవోటు యిచ్చాం. ఎవరి తెలివి తేటల్నిబట్టి వాడు సంపాదించు కోవచ్చు. బ్లాక్ మార్కెటు చేస్తున్న వారిని ఒక్కరినైనా ఉరితీశామా? లంచం పుచ్చుకున్నందుకు ఎవరినైనా శిక్షించామా? ఎన్నికల్లో ఎవరైనా నిలబడవచ్చు. గెలవొచ్చు. డబ్బులుపెట్టి ఓట్లు కొనుక్కోవచ్చు. ఓటర్లను తీసుకెళ్ళి దాచుకోవచ్చు. ఇంత స్వేచ్ఛ ఇంకెక్కడైనా ఉందా? అని అడుగుతున్నాను.

(లేదు, లేదు అని సభలో కేకలు)

పెహెభాష్! అలా చెప్పండి. ఇటువంటి మన దేశంలో అంతా కల్తీ అయిపోతోందని గోలపెడుతున్నారు. పాల్లో కల్తీ, మందులు కల్తీ, ఎరువులు కల్తీ, గోధుమపిండి కల్తీ, నేయి కల్తీ, గడ్డిక కల్తీ, గోంగూరక కల్తీ అని అరుస్తున్నారు. ఇది వట్టి కాకిగోలంటాను. వీరికి ప్రపంచజ్ఞానమే లేదంటాను. అసలు మన చరిత్రం చూడండి. అంతా కల్తీయే. పిలకిలుతీసేసి ఇంగ్లీషోళ్ళ కాపింగులు పెట్టుకున్నాం. గోచీలు మానేసి లుంగీలు కడుతున్నాం. ఆడవాళ్లు తొడుక్కోవే జాకెట్లు మగాళ్ళం తొడుక్కుంటున్నాం. అలాంటప్పుడు అంతా కల్తీఅంటే అర్థం ఏంటి? వ్యర్థశబ్దాలు తప్ప.

(సిగ్గుసిగ్గు అని పెద్దగా బొబ్బ ధ్వనులు తలలు - కేకలు).

"ఇదేమి ప్రజాస్వామ్యమయా మీరు నొణిగేటి? నాకు తెలుసు. మీకు హింసా బంజరోనే రత్నాలు పండిస్తున్నాయ ప్రక్కచేలు ఎండిపోతుంటాగా?

అసలు అని పండితకేతేగా. ఎంత నిస్వార్థపరుడు కాకపోతే ఇంతత్యాగం చేస్తాడో చెప్పండి. అసే జీవభక్తుడే.

అంతేకాదు. నలభై ఎకరాలు సంపాదించినా ఎంత నిరాడంబరుడుగా ఉంటాడు? వేమంలో మార్పు ఏమనా వచ్చిందా? ఎంత కలుపుగోలు తనం, ఎంత వినయవిధేయత?అతిథులు గ్రామంలోకి వచ్చినప్పుడు మర్యాదలు చేయటానికి రెండు చక్కటి డాబాలు పోగంబోకులోకట్టించాడు ఆస్థలంలో పాఠశాల పెట్టాలని. కొంతమంది అల్లరి చేశారు. పాఠశాల ఎక్కడ పెటకో కూడదో చెప్పండి; మన నాయకుడు పాఠశాల పెట్టటానికి ఎక్కువగాఖర్చు పెట్టరద్దని, చెట్లకిందైనా పెట్టడమని నెత్తిన నోరు పెట్టుకొని గోల చేస్తున్నాడు. అందువల్ల గిట్టని వాళ్ళ మాటలు మీరు ఎందుకు పట్టుకోవాలి.

ఇంకొక విషయం చెబుతానువినండి. ఆ రెండు డాబాలు కిట్టటం వలన గ్రామానికి ఎంత అందం మొచ్చింది. పరాయివాళ్లు ఎవరైనా వస్తే, మన గ్రామాలు ఎంత అభివృద్ధి అయ్యాయోయిని చూడంగానే అట్టే అరమైపోతుంది.

(సిగ్గు, సిగ్గు అని సభలో కేకలు)

ఒక గ్లాసుడు చల్లని పవర్ పోడా పుచ్చుకొని, గొంతు సవరించుకొని శ్రీ జంబు కేశ్వరంగారు తిరిగి ఉపన్యాసం ప్రారంభించారు.)

మన దేశంలో ప్రజాస్వామ్యం లేదని కొందరు దుండగులు ప్రచారం చేస్తున్నారు. మన దేశంలో ఉన్న ప్రజాస్వామ్యం మరే దేశంలోనైనా మాడుండేమో చెప్పండి. ప్రతివాడూ బాగుపడటానికి అవకాశమివ్వాం. బుర్రవోటు యిచ్చాం. ఎవరి తెలివి తేటల్నిబట్టి వాడు సంపాదించు కోవచ్చు. బ్లాక్ మార్కెటు చేస్తున్న వారిని ఒక్కరినైనా ఉరితీశామా? లంచం పుచ్చుకున్నందుకు ఎవరినైనా శిక్షించామా? ఎన్నికల్లో ఎవరైనా నిలబడవచ్చు. గెలవొచ్చు. డబ్బులుపెట్టి ఓట్లు కొనుక్కోవచ్చు. ఓటర్లను తీసుకెళ్ళి దాచుకోవచ్చు. ఇంత స్వేచ్ఛ ఇంకెక్కడైనా ఉందా? అని అడుగుతున్నాను.

(లేదు, లేదు అని సభలో కేకలు)

పెహెభాష్! అలా చెప్పండి. ఇటువంటి మన దేశంలో అంతా కల్తీ అయిపోతోందని గోలపెడుతున్నారు. పాల్లో కల్తీ, మందులు కల్తీ, ఎరువులు కల్తీ, గోధుమపిండి కల్తీ, నేయి కల్తీ, గడ్డిక కల్తీ, గోంగూరక కల్తీ అని అరుస్తున్నారు. ఇది వట్టి కాకిగోలంటాను. వీరికి ప్రపంచజ్ఞానమే లేదంటాను. అసలు మన చరిత్రం చూడండి. అంతా కల్తీయే. పిలకిలుతీసేసి ఇంగ్లీషోళ్ళ కాపింగులు పెట్టుకున్నాం. గోచీలు మానేసి లుంగీలు కడుతున్నాం. ఆడవాళ్లు తొడుక్కోవే జాకెట్లు మగాళ్ళం తొడుక్కుంటున్నాం. అలాంటప్పుడు అంతా కల్తీఅంటే అర్థం ఏంటి? వ్యర్థశబ్దాలు తప్ప.

(సిగ్గుసిగ్గు అని పెద్దగా బొబ్బ ధ్వనులు తలలు - కేకలు).

"ఇదేమి ప్రజాస్వామ్యమయా మీరు నొణిగేటి? నాకు తెలుసు. మీకు హింసా

స్వీకారం

ప్లేటో ఆదర్శరాజ్యం
అనువాదం: జి. వి. కృష్ణారావు
పుటలు 474 : వెల రు 10 లు
ప్రచురణ : సాహిత్యఅకాడెమీ, న్యూఢిల్లీ.

సేల్సుటాక్సు పత్రిక
(మాసపత్రిక)
ఎడిటర్ : ఎం. ఉదయభాస్కరరావు
32 పేజీలు; విడిప్రతి 50 న. పై.
సాలుచందా రు 5-50
అడ్రస్ : బ్రాడీపేట, గుంటూరు-2

చైతన్య యుగం
పక్షపత్రిక
సంపాదకుడు. యం. వి. నర్సింహారెడ్డి
వెల 32న.పై - పుల్ స్కేపు 16 పేజీలు;
అడ్రస్: అశోక్ నగర్ వీధి, కరీంనగరం.

ప్రాణభిక్ష
సాంఘిక నాటిక
రచన : పిడపర్తి
పేజీలు 44 వెల 70 న. పై.
దొరకుచోటు : పిడపర్తి ఎజ్రా, పిడపర్రు (పోస్టు) గుంటూరుజిల్లా.

వీరపల్నాడు
(చరిత్రాత్మక నాటకం)
రచయిత : పి. వి. భద్రం
పుటలు 132 వెల రు. 2 లు
దొరకుచోటు: పి. వి. వి. కృష్ణమీ
వేలంగి (పోస్టు) పశ్చిమగోదావరి జిల్లా

సినిగెడు
పంచాలకుడు : కల్లూరి కామయ్య,
పుటలు 80 వెల: రూపాయి.
దొరకు చోటు : వనజాక్షి, పల్లికమన్సు, ట్రంకురోడ్డు, నెల్లూరు.

గ్రంథ సమీక్ష

కాలప్రవాహం
(నవల)
రచన: తుర్లపాటి కృష్ణమూర్తి,
ప్రతులకు:
విశాలాంధ్ర ప్రచురణాలయం
విజయవాడ.
వెల రు. 2-50

గ్రామాలలోని పరిస్థితులలో మార్పులు తేవాలని, అక్కడి మౌఢత్వాన్ని వెనుక బాటుతనాన్ని తొలగించి వాటినిఅభివృద్ధి పథంలో నడిపించాలని, రాజుఅనే ఈ నవలలోని ప్రధాన పాత్రి ఉన్నతోద్దేశాలలో ఒక గ్రామానికి విలేజ్ లెవల్ వర్కరుగా ఉద్యోగం సంపాదించి వెళ్ళాడు. కాని గ్రామంలో, అడుగులోనే పాంప పొదన్నట్లు, అతని నివాస స్థానాన్ని గురించిన సమస్య చిక్కులతో ఎదురవుతుంది. ప్రభుత్వ ఉద్యోగిగా గ్రామంలో ప్రవేశించి అతనికి సహాయం చేయవలసిన బాధ్యత గల మనుషులు, కరణాలు సహాయం చేయకపోగా, తమ తిరస్కారభావం, అతి తెలివి బయట పెట్టుకుంటారు.

అంతకుపూర్వం ఆ వూరికి మునసబుగా వున్న వ్యక్తి సుందరంగారు పంచాయతీ రాజ్య అవతరణతో, పంచాయతీ అధ్యక్షులుగా రూపాంతరం పొంది, గ్రామ పరిపాలనలోని తమ అధికారాన్ని, దర్జాని చేజారిపోయించుకుంటూ వుంటాడు అతని అనుయాయులకు ప్రెసిడెంటుగారు నందీ అంటే నంది, కాదు పంది అంటే పందే!

గ్రామంలో పెత్తనం చేసే వారిలో ఎన్నికలకాలదుర్మార్గాలు, దౌర్బల్యాలు గూడుకట్టుకొని వున్నా, మంచికోసమని, నిజాయితీ కోసమని, అభివృద్ధి కోసమని తనిం చేవారు గూడా ఆ గ్రామంలో వున్నారు.

బీదవాడయిన రాములయ్య, అతని కూతురు మంగి, అతని అల్లుడు-ఆదోని బహువా స్త్రవికంగా చిత్రితమయిన కుటుంబం! తమ వ్యాదయంలో నమంచిని ఎదుటి వారికిచ్చి, వారి హృదయంలో పాలు పంచుకుందామనే తత్వం వారిది.

ఆవూరి పంతులుగారు రాజుకు సన్నిహితుడు. అతనికి గ్రామంలోని పరిస్థితులు బాగా తెలుసు. అని మార్పులనే తహతహ గూడా అతనికున్నది. కాని ఆ ప్రయత్నంలో యెదురయ్యే కష్ట నష్టాలను తిక్కరించ గల శక్తి సామర్థ్యాలు చాలక తన ఆవేదనను తనలోనే భరించుకుంటూ కాలకాలం గడుపుతూ వుంటాడు. అతనికి రాజులోకనపడ్డ ఆత్మవిశ్వాసం, కార్యదీక్ష బాగా నచ్చాయి. తన శక్తిమేరకు రాజుకు తోడ్పడుతూ, అతని కృషియందు పూర్తి సానుభూతి కలిగి, తన అనుభవాన్ని అతనికి రిక్తగా ఉపయోగించాలని ప్రయత్నించుతూ వుంటాడు.

రాజు గ్రామంలోని దుర్మార్గుల శర్మల చేతులలో హత్య చేయబడతాడు అంతమాత్రంచేత రాజు నబటిన కార్యం సమసిపోదు. రాజు కార్యక్రమానికి సర్వత్రా అండదండలు చేకూరడం, ప్రతీ శక్తులకు నాయకుడుగా వుంటూవచ్చిన మనసబు సుందరంగారి కుమారుడు సయితం తండ్రి చేస్తున్న దుర్మార్గాలకు ఎదురయ్యే పరిస్థితులేర్పడి, తమ తనిం నిజమని తేలిన తరువాతనే, కక్షతో, చేతగాని తనంతో, ఈ హత్యకు వారు ఒడిగట్టుతారు.

రాజు గాంధీగారి అహింసా సిద్ధాంతంలో నమ్మకమున్నవాడు.

తింటానికి, వుంటానికి లోటు లేని వాడయినా; జీతంకోసం కాకుండా, సమాజంలో కొంత అభివృద్ధి కరమైన కృషి సాగించాలనే ఉన్న తాదర్శంతో అతను గ్రామానికి చేరుకుంటాడు. అటువంటివారిని ఆకర్షించే విధంగా, జీలసరిమత్తులు, ఎంటాయితి సమితులు వున్నాయా అంటే అదికేలేదు. బంధుప్రీతి, ఆపక్షపాతం, అవినీతి, కాంగ్రెసు ప్రభుత్వపు అన్ని రంగాలకంటే వీటిలోనే మరీ కొట్టవచ్చినట్టు కనపడుతున్నాయని అనవచ్చు. అయినా రాజు విలేజ్ లెవల్ వర్కరుగా వుద్యోగం సంపాదించి మంచి కృషి సాగిస్తాడు.

అహింసావాదిఅయిన రాజుకు ఎదురయినవి: దౌర్జన్యం,కుర్చణ కొండమీద నుంచి దూకేటప్పుడు వదిని మెల్లగా ప్రవహించమని చెప్పడం ఎంత అసహజమో, సమాజంలో విస్ఫవాత్మకంగా వస్తున్న మార్పులన్నీ అహింసప్రధానంగా రావాలనడం అంతి అసహజంగా వుంటుంది. కాని రాజు ప్రజలనంటి పెట్టుకొని, వారి సమస్యలతో సతమతమయ్యేవాడు. సమస్యలకైన ఉద్దేశాలు, ఆవేశాలు పెరిగిపోయే అవకాశాలేలేగున్నాయో అతను సానుభూతితో అర్థం చేసుకొనగలడు. అవినీతితో రాజీపడడం ఖరమని అతనికి తెలుసు. కాబట్టే అతని అహింసాతత్వం ప్రజల ఉద్యమాలకు వెన్నుపోటు పొడిచే ద్రోహతత్వానికి మారుపేరుకాకుండా, ఏ సహాదయమైతే కిలవారి ఇంటబడ్డ లేని వారి బాధలలో భాగం పంచుకోవేలా చేస్తుందో ఆసహనీయానికి సాక్ష్యంగా మాత్రం వుంటూ వచ్చింది.

ఈ దృక్పథంనుంచి దూసినప్పుడు రాజు పాత్ర చిత్రీకరణలో రచయిత మంచి మొగుడు దిద్దాడని చెప్పుకోవాలి.

రాజు, పంతులుగారి బిడ్డ కమల ఒకరిని గురించి ఒకరు, ఒకరు సాన్నిధ్యంలో ఒకరుగా వున్నప్పుడు రచయిత కథను చాకచక్యంగా నడుపుకుంటూ వచ్చారు. రాజు చెల్లెలు కథరాజు యండు పాత్రకులకున్న సదభిప్రాయాన్ని పెంపొందించుతుంది.

మన సమాజంలోని పరిస్థితులను, ముఖ్యంగా గ్రామాలలోని పరిస్థితులను మన కండ్లముందుంచి, మనం ఏయే శక్తులకు వ్యతిరేకంగా పోరాడవలసి వుంటుందో, అందులోగల కష్ట సుఖాలేమిటో ఈ నవల తెలియ చేస్తుంది.

కొన్ని చిన్న చిన్న వాస్తవాలకు నిజమయిన రూపకల్పన చేయడంలో రచయిత కొంతవరకు అశ్రద్ధకనపరిచారని చెప్పాలి ఒక రచన వాస్తవాన్ని మనకు ఎంత దగ్గరగా తీసుకొనివస్తే అంత ప్రతి పాత్రిమవుందని అందరు రచయితలు గుర్తించుకోవడం బాగుంటుంది.

చిత్తజగత్తు
(మూడో పేజీ తరువాయి)

స్థావరాలపై బాంబులు వేసి కంటె భూమిపై నుంచే ఆసని చెయ్యవచ్చు. భూమిమీద ఏ ప్రాంతంలో నైనా రాకెట్లో గుర్తుగా బాంబులు వెయ్యగలమని రష్యా అన్నమాటలు ఇటీవలి జంట అంతరిక్ష నౌకలు పూర్తిగా రుజువు చేశాయి.)

సర్ జాన్ పెద్ద పోరపాటు చేసినట్టుకడంలేదు, ఆయన చెప్పే మానవ కళ్యాణానికి రష్యా చేసే అంతరిక్ష ప్రయోగాలు అవరోధంగా ఉన్నాయి. రష్యా నిరాయుధీకరణ కోరుతున్నది; విశ్వశాంతికోసమూ, బడుగుదేశాల అభివృద్ధికోసమూ చేస్తున్నది. సర్ జాన్ సహేతుకంగా ఆక్షేపించదలిస్తే కేవలం అమెరికా కాస్త మాత్రమే విమర్శించవలసి ఉంటుంది ఏకారణంచేత ఆ మన ఆపని చేయలేదో మనకు తెలియదు.

శాస్త్రీయవిద్యదిరుగుతూ అక్షరాలేక ప్రజలఎదుట ఉండటం మానవ పురోగమనానికి మనస్తత్వశాస్త్రాల అవసరం. ఆనుకూల్య యుగానికి రేడియో లూ, విమానాలూ, రాడార్, ఆణుశక్తీ, స్పుత్నిక్ లూ,అంతరిక్ష నౌకలూ కొండగుర్తులు. రాజకీయంగానూ, ఆర్థికంగానూ, గత యుద్ధంలోనూ రష్యా సాధించినవిజయాలు ప్రపంచ ప్రజలలో చాలా చైతన్యాన్ని కలిగించాయి. కోట్లాది ప్రపంచ ప్రజలలో జ్ఞానతృష్ణా, చైతన్యమూ కలిగాలంటే ఇలాంటి కొండగుర్తులు ఎంతైనా అవసరం. ఆతృష్ణా, చైతన్యమూ ప్రజలలో కలిగిన నాడు మానవ కళ్యాణానికి అవసరమైన శాస్త్రవేత్తలూ, ఇంజనీర్లూ, సాంకేతిక వేత్తలూతమంతటతామేపుట్టుకొస్తారు.

ప్రాచీన గాథాలహరి
2-వ భాగము
రచన: పిలకా గణపతిశాస్త్రి
వెల: రూ. 2-25
ప్రతులకు: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు,
రాష్ట్రపతిరోడ్డు: సికింద్రాబాద్.

భారతీయసాహిత్యంలో, చరిత్రలో రచనా తరమయిగాథలు వాటిని సంతరించి. సులభమయిన రీతిలో విధంగా లకా [illegible] ప్రశంస [illegible]

చెఱసాల
(4 వ పేజీ తరువాయి)

నా మీదవుంది?—"

"ఏమిటే ఆ బాధ్యత?" అని కోసమాట అందుకొని ప్రశ్నిస్తూ ఓంకారయ్య లోనికొచ్చాడు.

"అమాయికి ఆ రాజనే ఆయన క్షేమ సమాచారాలు తెల్పుమని చీటీ రాసి పంపారు" అంది అమాయకంగా, చంద్రమతి.

ఇంతలోనే ఎందుకు నోరుజారేనా అని పెదవికొరుక్కొంది.

"వాశాదూ! ఏదాచీటీ?"అన్నాడు పురుషుడూ. చంద్రమతిమాట్లాడలేదు. కపం కూతురువద్ద వున్నదని కూడా చెప్పలేదు.

"మాట్లాడవేమే ముంగిదయ్యమా? ఎక్కడుంది?" అన్నాడు నోరుచించుకొంటూ.

"నా దగ్గరేవుంది. చింపేశాను" అంటూ లలిత చెప్పేసింది.

"చింపుతావ్? ఎందుకు చింపవ్! నువ్వాడి తిరఫున పూసుకోబట్టే నీకీ పని జరిగింది."

"ఫరా లేదు. మీకేం బాధపడ్డం లేదు గా."

"లేదు. కాని నా కిదుపుడు ...

"ఇలాంటిది పుట్టింటేదేమ అని బాధపడుతున్నారు అంతేగా." అంది లలిత ఓంకారయ్య మాట సాంతం పూర్తి చెయ్యకముందే అందుకొని.

"ఔను." అన్నాడు.

"మీరా బాధ ఎప్పుడూ పడతారు. న్యాయంగా వాళ్లడిగిన కూలి రేట్లు మీరు వొప్పుకోవలసి కాలం అలాగే బాధపడతారు. వాళ్లే నిర్ణయం అమలు జరిగేవరకూ కాయకష్టాలా పేరు ప్రయత్నించవలసివుంటుంది."

"అమాయ్. ఈ పంతం మానుకో. మనిద్దరి మధ్యా 'లడాయి' ఎవరన్నా వింటే నవ్వి పోతారు." అన్నాడు ఓంకారయ్య.

"ఆరునూరయ్యేది, నూరు ఆరయ్యేది అనుకున్నదన్నట్టు జరగాల్సిందే. నా మీదమాపేదయా, సానుభూతి కాస్త ఆ పేదవాళ్ళకట్టి చూపండి - అంది లలిత. దాంతో ఓంకారయ్యకు ఒళ్ళంతా శివమెత్తిపోయింది. కూతుర్నే మీ అసలేక లయవమ్మమీద విరుచుకుపడ్డాడు —

"లచ్చీ! ఆ వైష్ణవ కాగితాలు మోసుకొచ్చావంటే నీవళ్ళు హుషారై పోతుంది ఉన్న మూన్నాళ్ళూ జాగ్రత్తగా మసలుకో - ఆ వుద్యోగం కాస్తా వూడిపోతుంది" అంటూ దుసరుసలాడుతూ వెళ్ళిపోయాడు. చంద్రమతికూడా భర్త ననుసరించింది.

"లచ్చీ! నువ్వేం భయపడకు. భయపడితే నువ్వేం పనిచేస్తావ్! రాజు కనబడితే-కొంచెం క్షే